తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ గురువారం 29 - 10 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 3

# చిత్తలూరులో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వైద్య శిబిరం నిర్వహించిన మార్కెట్ చైర్మన్ శంకర్‌రెడ్డి

**ప్రజావారధి/శాలిగౌరారం**
పేద ప్రజలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం లయన్స్ క్లబ్ విశేష కృషి చేస్తోందని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరు శంకర్ రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ ఆస్పత్రి సహకారంతో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మార్కెట్ చైర్మన్ శంకర్‌రెడ్డి తన తల్లిదండ్రులు స్వర్గీయ పాదూరు మేఘమ్మఅనంతరెడ్డిల జ్ఞాపకార్థం కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప అవకాశమన్నారు. శిబిరంలో 220 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 65 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. 50 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి అందులో 21 మందిని ఆపరేషన్ల నిమిత్తం ప్రత్యేక బస్సులో సూర్యాపేటకు తరలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిరిగాని వెంకన్న, ఉప సర్పంచ్ యనమల్ల శంకర్, మాజీ సర్పంచ్ బొమ్మగాని రవి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల ఆంజనేయులు, జోన్ చైర్మన్ డెంకల సత్యనారాయణ, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, జీఎస్టీ జిల్లా కోఆర్డినేటర్ ఎర్ర శంభులింగారెడ్డి, క్లబ్ కార్యదర్శి కప్పల శ్రీకాంత్, కోశాధికారి మురారిశెట్టి కరుణాకర్, క్లబ్ ప్రతినిధులు రామడుగు వెంకట్రామశర్మ, చామల జైపాల్ రెడ్డి, గండూరి విజయ, యామగాని వెంకన్న, కంటి వైద్య టెక్నీషియన్స్ ఇందిర, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత ధనుంజయ్య, మాజీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
గురువారం
జనరల్ న్యూస్
29 - 10 - 2026




# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శాలిగౌరారం విద్యార్థులు

ప్రజావారధి/శాలిగౌరారం
నల్లగొండ మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన పీఎంశ్రీ బాలుర కబడ్డీ పోటీల్లో శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. ఈ పోటిల్లో పాల్గొని ప్రతిభ కనబర్చిన పదవ తరగతి విద్యార్థులు పర్వతం విజయ్ కుమార్, రాచకొండ యశ్వంత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలను ప్రిన్సిపల్ కృష్ణమోహన్, పీడీ బొడ్డు మల్లేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ప్రజావారధి/శాలిగౌరారం
రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరు శంకర్ రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండలం మాదారం గ్రామంలోని టీఆర్ఆర్ కాటన్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పత్తిని ఆరబెట్టి, తేమ శాతం 8 నుండి

## మాదారంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

12శాతం లోపు ఉండేలా చూసుకొని కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. మద్దతు ధర కింద రూ.8667 చొప్పున 'ఏ' గ్రేడ్ పత్తిని సీసీఐ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ తోటకూరి పరశురాములు, ఎంపీడీవో బంగారు విజయ్ కుమార్, డిటి విజయ శేఖర్, ఏఈవోలు కీర్తి, ప్రదీప్, మార్కెట్ కమిటీ కార్యదర్శి చీనానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత ధనంజయ్య, నాయకులు అన్నెబోయిన సుధాకర్, కందాల సమరం రెడ్డి, నోముల జనార్దన్, వేముల గోపినాథ్, బెల్లి వీరభద్రం, ఇందూరి శ్రీను, మిల్లు ఓనర్లు తానం జోజిరెడ్డి, వెంకటనర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలి



## కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్

ప్రజావారధి/శాలిగౌరారం
ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నవంబర్ 1న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి పిలుపు మేరకు నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్గొండ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నెబోయిన సుధాకర్ పిలుపునిచ్చారు. శాలిగౌరారంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటు చోరీ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే నినాదంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు భూపతి అంజయ్య, బెల్లి వీరభద్రం, భూపతి వెంకన్న, నోముల జనార్దన్, పెరుమాండ్ల నరేష్, కడారి అంజయ్య, బోడ విజయ్‌కుమార్ ఆయన వెంట ఉన్నారు.